# 8.డోలనాలు

## స్టడీ నోట్స్

**1.1. ఆవర్తన చలనము:** తనంతట తానుగా నిర్ణీత కాల వ్యవధుల తరువాత పునరావృతమగు చలనమును ఆవర్తన చలనం అని అంటారు. **ఉదా:** సూర్యుని చుట్టూ గ్రహముల చలనము.

**1.2. డోలనాలు:** మధ్యమ స్థానములో ఉన్న వస్తువునకు కొంచెం స్థానభ్రంశం కలుగజేసినపుడు, ఆ వస్తువును మరల మధ్యమ స్థానమునకు తీసుకొని వచ్చుటకు ఒక బలము పనిచేయుచుండును. దీని వలన ఆ వస్తువు కంపనములు చేయుచుండును. వస్తువు పౌనఃపున్యం తక్కువగా ఉంటే దాన్ని డోలన చలనం అని (చెట్టు కొమ్మ చేసే డోలనం వంటిది), పౌనఃపున్యం ఎక్కువగా ఉంటే దాన్ని కంపన చలనం (సంగీత వాయిద్యంలోని తంత్రి చేసే కంపనం వంటిది) అని అంటారు.

**2.0 సరళ హరాత్మక చలనం :** ఏదైనా ఒక వస్తువు, ఒక స్థిర మాధ్యమిక బిందువుపరంగా ముందుకూ, వెనుకకు రేఖాగమనం చేస్తున్నప్పుడు, దాని త్వరణం విలువ ఆ వస్తువు స్థాన భ్రంశానికి అనులోమానుపాతంలో ఉంటూ,త్వరణం దిశ ఎల్లప్పుడూ ఆ మాధ్యమిక బిందువు వైపే ఉండే చలనాన్ని సరళ హరాత్మక చలనం అంటారు.




అనగా త్వరణం$\propto$ –స్థానభ్రంశం

$\Rightarrow$ $a \propto -x$

$\Rightarrow$ $a = -kx$, ఇక్కడ K అనుపాతస్థిరాంకం.

ఋణగుర్తు వల్ల త్వరణ మరియు స్థానభ్రంశాలు ఎల్లప్పుడూ వ్యతిరేక దిశల్లో ఉంటాయని తెలుస్తుంది.

**ఉదా :** లాగి వదిలిన భారగ్రస్థ స్ప్రింగ్ చలనం, శ్రుతిదండం భుజాల కంపనాలు స్వల్పస్థాన భ్రంశాలు గల లఘులోలకం డోలనాలు.

**3.0 నిర్దేశ వృత్తం సహాయంతో సరళ హరాత్మక చలనాన్ని వివరించడం :**

A వ్యాసార్ధం గల వృత్తపరిధిపై సమకోణీయ వేగం $\omega$ తో గమనంలో ఉన్న కణం 'P' ని తీసుకుందాం. $XX^1$ , $YY^1$లు రెండు పరస్పరం లంబంగా ఉన్న వృత్త వ్యాసాలైతే M మరియు N లు P యొక్క రెండు లంబపాదాలు. ఒక కణం వృత్తపరిధిపై భ్రమణం చేస్తున్నపుడు ఆ కణం యొక్క లంబపాదాలు వృత్త వ్యాసంపై చలిస్తాయి. కణం ఒక భ్రమణం పూర్తి చేసేటప్పటికి వృత్త వ్యాసంపై M,N లంబపాదాలు ఒక డోలనం చేస్తాయి.




లంబపాదం యొక్క స్థానభ్రంశం $y = A\sin\omega t$

అభికేంద్ర త్వరణం $(a_r) = A\omega^2$

$YY^1$అక్షంపై లంబపాదం యొక్క త్వరణం $= a_r \sin\theta$

$= A\omega^2 \sin\theta = A\omega^2 \sin\omega t$

లంబపాదం యొక్క త్వరణం $a = A\omega^2 \sin\omega t \Rightarrow a = -\omega^2 y$

ఋణ గుర్తు త్వరణం, స్థానభ్రంశం ఎప్పుడూ వ్యతిరేక దిశలో ఉంటాయని తెలియజేస్తుంది. అనగా వృత్త వ్యాసంపై లంబపాదం యొక్క చలనం సరళహరాత్మక చలనం.

BABY BULLET-Q

**4.1 లఘులోలకం :** భారరహితమైన, సాగదీయడానికి వీలుకాని, సన్నని పురిలేని దారానికి వ్రేలాడదీసిన లోహపు గోళాన్ని లఘులోలకం అంటారు.

**4.2 లఘులోలకం పొడవు :** ఆధార బిందువు నుండి గోళం గరిమనాభి వరకు గల దూరాన్ని లోలకం పొడవు అంటారు.

**4.3 లఘులోలకం ఆవర్తన కాలానికి సమీకరణం :**




లఘులోలకం పొడవు '$l$' గురుత్వత్వరణం '$g$' అయిన ఆవర్తనకాలం $T = 2\pi\sqrt{\frac{l}{g}}$

**గమనిక 1 :** నిర్దిష్ట ప్రదేశం వద్ద డోలనావర్తనకాలం లోలకం పొడవు యొక్క వర్గమూలానికి అనులోమానుపాతంలో ఉంటుంది. $T \propto \sqrt{l}$

**గమనిక 2 :** డోలనావర్తనకాలం గురుత్వత్వరణం యొక్క వర్గమూలానికి విలోమానుపాతంలో ఉంటుంది. $T \propto \frac{1}{\sqrt{g}}$

**గమనిక 3 :** డోలనావర్తనకాలం గోళం యొక్క ద్రవ్యరాశి, కంపనపరిమితిపై ఆధారపడదు.

**4.5 సెకనుల లోలకం :** రెండు సెకనుల డోలనావర్తనకాలం గల లఘులోలకాన్ని సెకన్ల లోలకం అంటారు.

**సెకనులలోలకం పొడవు :**

$$T = 2\pi\sqrt{\frac{l}{g}} \Rightarrow 2 = 2\pi\sqrt{\frac{l}{g}} \Rightarrow 4 = 4\pi^2\frac{l}{g} \Rightarrow l = \frac{g}{\pi^2}$$

**గమనిక :** భూఉపరితలంపై సెకనుల లోలకం పొడవు సుమారుగా 1m.




**4.5 శక్తి నిత్యత్వ నియమం :** లఘులోలకం డోలనాలు చేసేటపుడు ఏ బిందువు వద్దనైనా మొత్తం శక్తి స్థిరం. PE+KE = స్థిరరాశి.

**5.1 భారగ్రస్తస్ప్రింగ్ – బలస్థిరాంకం నిర్వచనం :**

స్ప్రింగ్‌లో ఏకాంక సాగుదలకు జనించే పునఃస్థాపక బలాన్ని దాని బల స్థిరాంకంగా నిర్వచిస్తారు.

**సూత్రం :** $k = \frac{F}{x}$

S.I ప్రమాణం : $Nm^{-1}$

**5.2 భారగ్రస్తస్ప్రింగ్ డోలనావర్తన కాలానికి సమీకరణం :**

వస్తువు యొక్క ద్రవ్యరాశి m, బల స్థిరాంకం k అయిన $T = 2\pi\sqrt{\frac{m}{k}}$




**5.3 స్ప్రింగ్ డోలనావర్తన కాలం :**

$$T = 2\pi\sqrt{\frac{\text{స్ప్రింగ్‌లో సాగుదల}}{\text{గురుత్వత్వరణం}}} = 2\pi\sqrt{\frac{x}{g}}$$

BABY BULLET-Q

**6.** **స్వేచ్ఛా డోలనాలు:** ఒక వ్యవస్థను (లఘులోలకం లేదా స్ప్రింగ్‌కు వేలాడదీసిన దిమ్మె లాంటివి) మాధ్యమిక స్థానం నుంచి స్థానభ్రంశం చెందించి వదిలేస్తే, అది తన సహజ పౌనఃపున్యంతో డోలనాలు చేస్తుంది. ఈ డోలనాలను స్వేచ్ఛా డోలనాలు అని అంటారు.

**7.** **బలాత్కృత లేక చోదిత డోలనాలు:** ఎప్పుడూ పని చేసే అవరోధ బలాల వల్ల స్వేచ్ఛా డోలనాలు చివరకు క్రమంగా నశిస్తాయి. కానీ ఒక బాహ్యకారకం ఈ డోలనాలను కొనసాగించగలదు. ఈ డోలనాలను బలాత్కృత లేదా చోదిత డోలనాలు అని అంటారు. బలాత్కృత డోలనాలలో, వ్యవస్థ తన సహజ పౌనఃపున్యంతో కాక బాహ్యకారకం పౌనఃపున్యంతో కంపిస్తుంది.

**8.** **అవరుద్ధ డోలనాలు:** కంపన పరిమితి క్రమంగా తగ్గుతూ చివరకు ఆగిపోయే కంపనాలను అవరుద్ధ డోలనాలు అని అంటారు.

**9.** **అనునాదం**: చోదక బలం పౌనఃపున్యం, వ్యవస్థ సహజ పౌనఃపున్యమునకు దగ్గరగా ఉన్నపుడు డోలకం కంపన పరిమితిలో పెరుగుదల కలిగే దృగ్విషయాన్ని అనునాదం అని అంటారు.

## ముఖ్య సూత్రాలు

**1. నిర్దేశ వృత్తం పరంగా :**

సరళహరాత్మక చలనంలో ఉన్న కణానికి.

(i) స్థానభ్రంశం $y = A\sin(\omega t+\theta)$

(ii) వేగం $v = A\omega\cos\omega t$ (or) $v = \omega\sqrt{A^2 - y^2}$

(iii) త్వరణం $a = -\omega^2 y$

(iv) ఆవర్తనకాలం $T = \frac{2\pi}{\omega}$ (or) $T = 2\pi\sqrt{\frac{y}{a}}$

(v) పౌనఃపున్యం $n = \frac{1}{T} = \frac{\omega}{2\pi}$ (or) $n = \frac{1}{2\pi}\sqrt{\frac{a}{y}}$

(vi) గతి శక్తి $KE = \frac{1}{2}m\omega^2(A^2 - y^2)$

(vii) స్థితిశక్తి $P.E = \frac{1}{2}m\omega^2 y^2$

(viii) $TE = \frac{1}{2}m\omega^2 A^2$




**II. లఘులోలకం సమీకరణాలు :**

లఘులోలకం ఆవర్తనకాలం $T = 2\pi\sqrt{\frac{l}{g}}$

సెకనుల లోలకం పొడవు $l = \frac{g}{\pi^2}$

మొత్తం శక్తి $TE = \frac{1}{2}m\omega^2 A^2$




BABY BULLET-Q